

మానవ ప్రయత్నం విఫలమైనప్పుడు దైవమే దిక్కు


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 18 జూన్, 2024 | పేజీలు : 04


# శివనామస్మరణతో మార్మోగిన చెర్వుగట్టు



ఏకాదశి పర్వదినాన పోటెత్తిన భక్తులు..

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** తెలంగాణలో శైవ క్షేత్రాలలో ప్రసిద్ధి చెందిన చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం సోమవారం ఏకాదశి ని పునస్కరించుకొని భక్తులతో కిటకిటలాడింది. వేసవి కాలం సెలవులు ముగియడంతో పిల్లల తో తల్లిదండ్రులు అత్యధిక సంఖ్య లో దేవస్థానానికి విచ్చేశారు. భక్తులు తెల్లవారు జాము నుండే రామలింగేశ్వరుని దర్శనానికి బారులు తీరారు. సోమవారం పైగా ఏకాదశి కావడంతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

**ఆరోగ్య క్షేత్రంగా విరాజిల్లుతూ**

అనారోగ్యంతో బాధపడుతున్న బాధపడుతున్న వారు చెర్వుగట్టు క్షేతంలో రాత్రి నిద్ర చేసి ఉదయం నే శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుంటే సకల రోగాలు తొలిగిపోతాయాన్ని ప్రగాఢ నమ్మకంతో నేటికీ భక్తులు విశ్వసిత్తున్నారు, అదేవిధంగా రోజు రోజు కు గుట్ట పైన నిద్రించే భక్తుల సంఖ్య పెరుగుతు వస్తుంది.



**నేటికీ తీరని ట్రాఫిక్ సమస్య**

చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం కు గుట్ట పైకి, కిందికి వాహనాల రాకపోకలకు ఒకటే రహదారి కావడం తో ప్రత్యేక రోజులలో వాహనాల రద్దీ ఎక్కువగా రావడంతో వాహనాలు గుట్ట పైకి వెళ్లే, కిందికి వచ్చే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ద్వి చక్ర వాహన దారులకంటే కార్లలో వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉండేసరికి పార్కింగ్ సమస్య తీవ్రతరమైనది. దైవదర్శనానికి వస్తే చెర్వుగట్టు లో ట్రాఫిక్ సమస్యలతో సతమాతమౌతున్నామని భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవాలయ అధికారులు ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించి భక్తుల సౌకర్యవంతంగా దర్శనం చేయనుకునేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# అల్లా దయ అందరిపై ఉండాలి



ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** అల్లా దయా అందరిపై ఉండి సుఖసంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాషానాయక్ తండా సమీపంలోని ఈద్గాలో జరిగిన బక్రీద్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి బక్రీద్ పండుగ నిదర్శనమని, సమాజంలో ప్రతి ఒక్కరు సోదరబావంతో నీతి నిజాయితితో మెలగాలన్నారు. ధనిక,పేద తారతమ్యాలు లేకుండా రాగద్వేశాలకు అతీతంగా మైనార్టీలందరు భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు అత్తర్ మౌలానా, ఈద్గా కమిటీ గౌరవ అధ్యక్షులు సయ్యద్ సలీం, అధ్యక్షులు కరీం, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, కౌన్సిలర్ తాహెర్, జెడ్పిటిసి జీడి భిక్షం, నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, రఫీ, ఆకుల లవకుష, మద్ది శ్రీనివాస్, జాను నాయక్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# గంజాయి విక్రేతల అరెస్ట్



డీఎస్పీ రాజశేఖర్‌రాజు

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** యువతకు గంజాయి అలవాటుచేసి వారికి గంజాయిని విక్రయిస్తూ మాదకద్రవ్యాలకు బానిసన చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. సోమవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని రోజులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కొంతమంది వ్యక్తులు అక్రమంగా గంజాయిని తీసుకొచ్చి దామరచర్ల, మిర్యాలగూడ మండలాల్లో యువతకు గంజాయి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. నల్లగొండ ఎస్పీ ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో మిర్యాలగూడ రూరల్ సీఐ కె.వీరబాబు ఆధ్వర్యంలో వాడపల్లి ఎస్ఐ, సిబ్బందితో కలిసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి అమ్మే వ్యక్తులను 12 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో ప్రధానంగా దాచేపల్లి మండలానికి చెందిన సాకేటి పోలినాయుడు, అతని కొడుకు తిరుపతి నారంనాయకుడులు తమకు పరిచయం ఉన్న విశాఖపట్నం జిల్లా పాడేరు నుంచి బాబి అనే వ్యక్తి దగ్గర నుంచి తెలంగాణ సరిహద్దు దామరచర్ల, మిర్యాలగూడ మండలాల్లో విక్రయిస్తున్నారు. గంజాయిని చిన్న పొట్లాలు, సిగిరెట్ పీకలు మాదిరిగా రూపొందించుకోని విక్రయిస్తూ వారి ద్వారా మరల గంజాయి 30 గ్రాముల ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయిస్తున్నారని వివరించారు. సోమవారం ఉదయం తమకు ఈ విషయమై నమ్మదగిన సమాచారం రాగా వాడపల్లి ఎస్ఐ తన సిబ్బందితో కలిసి బొత్తలపాలెం గ్రామ శివారులోని రైల్వే అండర్ పాస్ వద్ద అదే సమయంలో 12 మంది నేరస్తులు వారి వదద నుంచి మూడు మైటార్ బైక్‌లను, గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇలాంటి నేరస్తుల విషయంలో గుర్తించి పోలీసులపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా చేసిన మిర్యాలగూడ రూరల్ సీఐ, వాడపల్లి ఎస్ఐలను ఆయన అభినందించారు. ప్రస్తుత సమాజంలో తమ పిల్లల నడవడికను ముందుగా గుర్తించాలని వారి నడవడిక, ప్రవర్తన అలవాటులో మార్పులను గమనించి జాగ్రత్త వహిస్తే వారి భవిష్యత్తును కాపాడిన వారు అవుతారని తల్లిదండ్రులకు సూచించారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని దుర్గామాత ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఆలయ నిర్వాహకులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, మహిళ జిల్లా అధ్యక్షులు నీలం పద్మ, వెంకటస్వామి, మాజీ సర్పంచ్ సందుల సురేష్, కౌన్సిలర్ సునీత శ్రీనివాస్ రెడ్డి, సమంత రెడ్డి, రాములు, ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## సమాజసేవతో పాటు పర్యావరణ రక్షణ హెల్పింగ్ హాండ్స్ నినాదం



**ప్రజాపక్షం/దేవరకొండ:** హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఇక నుండి వారి డోనేషన్‌లతో పాటు మొక్కలను పెంచాలనే ఉద్దేశంతో ఆపదలో ఉన్న వారికి సహకారం అందిస్తూ మొక్కలు కూడా ఇచ్చి వారితో నాటించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది హెల్పింగ్ హాండ్స్ బక్రీద్ పండుగను పురస్కరించుకొని పట్టణానికి చెందిన అబ్దుల్ రషీద్ గత 8 నెలలుగా మంచానికి పరిమితం అయ్యారు. ఆటో నడుపుకుంటూ జీవనం సాగించే రషీద్ కుటుంబ పోషణకు ఇబ్బంది కరంగా మారడంతో ఆరోగ్యం బాగుపడాలని మందులు వాడుతూ కోలుకుంటున్నాడు రషీద్‌కు ఆరుగులు పిల్లలు ఉండడంతో దిక్కుతోచని పరిస్థితుల మధ్య ఇబ్బంది పడుతున్నాడని తెలుకొని సోమవారం హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 13వేలు, 25కిలో బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు. అలాగే వారికి మొక్కలు బహూకరించి పెంచాలని సూచించారు.హెల్పింగ్ హాండ్స్ సభ్యులు అన్వేష్, నరేష్, సాయి, అజయ్, కృష్ణ, మణిదీప్, రమేష్, రిషి తదితరులు పాల్గొన్నారు.

## మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు

### మాజీ కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకరావడంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సహకారం అభినందనీయమని సూర్యాపేట జిల్లా మాజీ కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పని చేసినంతకాలం ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకవచ్చి వాటిని వెంటనే పరిష్కరించేలా, ఎన్నికలను విజయవంతం చేయడంలో మీడియా ప్రతినిధులు ఎంతో సహకరించారని అన్నారు. ప్రజలు, అధికారులకు మధ్య వారధిగా పని చేస్తూ సహకరించిన ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రస్తుత కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కు అదే చేయూతను అందించాలన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ సైదులు మృతిపై సిపిఐ దిగ్భ్రాంతి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** అనేక అక్రమాలను, అవినీతిని వెలికితీసిన సీనియర్ జర్నలిస్ట్ ఎలక సైదులు ఆకస్మిక మృతిపై సిపిఐ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో సీనియర్ జర్నలిస్టు ఎలక సైదులు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించిన సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజంలో చెడును ఎదురించే గుండె ధైర్యం ఉన్నవాడే నిజమైన జర్నలిస్టు అని అదే కోవలోకి వ్యక్తి ఎలక సైదులు అన్నారు. తనపై అనేక అక్రమ కేసులు బనాయించిన, అవినీతి,అక్రమాలను వెలికితీయడంలో నిరంతరం శ్రమించారన్నారు. ఆయన అకాల మృతికి సిపిఐ పార్టీ తరపున తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జర్నలిస్టు ఎలక సైదులు కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరీ, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ, యల్లావుల రమేష్, జక్కుల రమేష్, జి.రామాంజీ, వల్లపుదాసు కృష్ణ,సైదామేస్త్రీ పాల్గొన్నారు.

### జర్నలిస్ట్ సైదులు అకాల మృతి బాధాకరం : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సీనియర్ జర్నలిస్ట్ ఎలక సైదులు అకాల మృతి బాధాకరమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో జర్నలిస్టు ఎలక సైదులు మృతి కాంగ్రెస్ పార్టీకి,నియోజకవర్గ ప్రజలకు తీరనిలోటన్నారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## 18,19,20 తేదీల్లో డిహెచ్‌పిఎస్ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** తెలంగాణ రాష్ట్ర స్థాయి దళిత హక్కుల పోరాట సమితి రాజకీయ శిక్షణ తరగతులు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట జూన్ 18,19, 20ల్లో లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ నిర్వహించడం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, కళ్లెం కృష్ణ గౌడ్, డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు కాశపాక దయాకర్, ఎల్లంకి మహేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు 33 జిల్లాల నుండి ఎంపిక చేసిన 500 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివ రావు శిక్షణ తరగతులను ప్రారంభిస్తారని వారు చెప్పారు. తరతరాలుగా అణిచివేత అంటరానితనం, వివక్షత, దోపిడీ, పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక కులాల అభ్యున్నతి లక్ష్యంగా డిహెచ్‌పిఎస్ ఆవిర్భవించిందని చెప్పారు. దళిత హక్కుల పోరాట సమితి సమాజములో తరతరాలుగా అంటరానితనం అనే అవమానీయ దురాచారానికి అత్యంత దారుణంగా బలైపోతున్న దళితులను సామాజిక, ఆర్థిక, రాజకీయ ఆధిపత్యాన్ని ప్రశ్నించి, అనిచివేతలను ఎదిరించి, సమానత్వాన్ని సాధించేందుకు సంఘటితంగా చైతన్యవంతం చేయుటకు ప్రధాన లక్ష్యంతో దళిత సామాజిక దృక్పథంతో తెలంగాణ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జరగనున్నట్లు తెలిపారు.

## జులై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతు

### దుబ్బ రామకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు



**ప్రజాపక్షం/వలిగొండ :** రాజ్యాంగబద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు ఎస్సీలోని అన్ని ఉపకులాలకు జనాభా నిష్పత్తి ప్రకారంగా పంపిణీ జరగాలని అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాలకు పురుడుబోసిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించి జులై 7 నాటికి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడి నేటికీ 30 సంవత్సరాలు కావస్తుందని సందర్భంగా మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన నాటి నుండి కేవలం మాదిగల కోసమే కాకుండా సమాజంలో అన్ని వర్గాల ప్రజా సమస్యల మీద వృద్ధులు, వికలాంగులు, వితంతులు పెన్షన్ల పెంపు కోసం మరియు గుండె జబ్బు చిన్నారుల ఉచిత వైద్యం కోసం చేసిన పోరాటమే ఆరోగ్యశ్రీ కార్డు రూపకల్పనకు దారిదీసిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సందెలు శ్రీనివాస్ మాదిగ, యాకర్ నరసింహారావు మాదిగ, ఇటుకల దేవేందర్ మాదిగ, బాల నరసింహ మాదిగ, జాంగిర్ మాదిగ, పాముకుంట్ల బసవయ్య మాదిగ, మాజీ సర్పంచ్ బిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి



**ప్రజాపక్షం/ చిట్యాల :** కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య భవనంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు లేవనే సాంకేతిక కారణాలు చూపి అమలు చేయడం లేదని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో చేసిన తప్పులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయకుండా రెండు లక్షల రుణమాఫీని ఒకేసారి అమలు చేయాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసాను అమలు చేయాలని, వడ్లకు దొడ్డు ,సన్నాలు అని తేడా లేకుండా ప్రతి క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వాలని ,ఉచిత బస్సు ప్రయాణాల వల్ల మహిళలు పడే ఇబ్బందులు అధిగమించడానికి బస్సుల సంఖ్యను పెంచి అన్ని బస్సు స్టాపుల్లో బస్సులు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, స్థానిక నాయకులు శీల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్ మూసివేయాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** యాదాద్రి పవర్ ప్లాంట్ మూసివేయాలని బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గాదగోని మహేష్‌గౌడ్ అన్నారు. పవర్‌ప్లాంట్‌లో భూములు కోల్పోయిన వారికి ఇంతవరకు నష్ట పరిహారం చెల్లించలేదని, అక్రమార్కులు లబ్ధి పొందారని అందులో ఇంతవరకు ఒక్కరికి కూడా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, కాలుష్య నియంత్రణకు మొక్కలు నాటలేదని, ట్రయల్ చేసినప్పుడు ప్లయాష్ మీద పడితే దురద వస్తుందని స్తానికులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే పవర్ ప్లాంట్ మూసివేయకపోతే ఉద్యమం తప్పదని దానికి బదులుగా సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిరంజన్, శ్రీకాంత్, శరత్, రాజు, భీమరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం చదువుకు అడ్డు కాదు



**ప్రజాపక్షం/మిర్యాల-గూడ:** పేదరికం చదువుకు అడ్డుకాదని ఫెయిత్ బంజారా ఆశ్రమ ఛైర్మన్, సామాజిక వేత్త ధీరావత్ హన్యానాయక్ అన్నారు. ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్ సాంబశివరావు జన్మదినాన్ని పురస్కరించుకోని సోమవారం ఆశ్రమ చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులు, పండ్లు, మిఠాయిలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య విలువైన సంపద అని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఆశ్రమ చిన్నారులకు దాతలు అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదని అన్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో రమాబాయి, సుధారాణి, ఆశ్రమ చిన్నారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/గుండాల :** రానున్నది వానా కాలం కావడంతో మండల ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డా. హైమావతి మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానాకాలం దృష్ట్యా ప్రజలు ఇంటి పరిసరాలలో శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ప్రజలు ఎప్పటికప్పుడు చేతులను శుభ్రంగా ఉంచుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు.

## ఆర్‌డిఆర్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వెన్న మధుకర్ రెడ్డి



**ప్రజాపక్షం/చివ్వెంల:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వెన్న మధుకర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారని అన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలను అధిష్టానం గుర్తించాలని కోరారు. ఇటీవల జరిగిన ఎంపీ, ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ఎంతో కృషి చేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధితో పాటు కార్యకర్త, నాయకులకు ఏ చిన్న ఆపదా వచ్చిన నేనున్నానంటూ అండగా ఉండి తన స్వంత ఖర్చులతో సేవలు అందిస్తున్నారన్నారు. 5సార్లు ఎమ్మెల్యేగా, 3సార్లు మంత్రిగా పని చేసిన ఆయనకు పార్టీ ఉన్నతమైన పదవి ఇచ్చి గౌరవించాలని కోరారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



**ప్రజాపక్షం/డిండి:** మండలంలోని ముస్లీం, మైనార్టీ సోదరులు త్యాగానికి ప్రతీక అయిన పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని డిండి, దాసరినెమిలిపూర్, కందుకూరు, ఎర్రారం, చెరుకుపల్లి, బొల్లనపల్లి, బొగ్గులదోన, రహమంతాపూర్ గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో బక్రీద్‌ను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిండి ఎస్ఐ బి. రాజు తో పాటు పలు పార్టీల నాయకులు ముస్లీం, మైనార్టీలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.



**ప్రజాపక్షం/దేవరకొండ:** ముస్తీం, మైనార్టీలు త్యాగానికి ప్రతిక అయిన పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని సోమవారం పట్టణంలో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరులు మత పెద్దల ఆద్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు ముస్లీం, మైనార్టీ సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సోమవారం ముస్లీం సోదరులు భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సంత ప్రాంతంలో ఉన్న ఈద్ గా వద్ద ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మత పెద్ద నజీర్ మౌలానా మాట్లాడుతూ ముస్లీం సోదరులకు బక్రీద్ పండుగ పవిత్ర దినం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ ఇమామ్‌లు, మజీద్ కమిటి సభ్యులు, ఈద్ గా కమిటి సభ్యులు, పట్టణ ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** ముస్లింల పర్వదినం బక్రీద్ సందర్భంగా నార్కట్ పల్లిలోని ఈద్గాలో ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు పలువురు నేతలు తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసినవారిలో నార్కట్‌పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సిపిఎం నాయకులు చింతపల్లి బయన్న మాజీ ఎంపీటీసీ ఐతరాజు యాదయ్య జాల సైదులు దూదిమెట్ల వెంకటేశ్వర్లు తెలుసూరి నరసింహా తదితరులు ఉన్నారు.


**ప్రజాపక్షం/నల్లగొండ :** త్యాగాలకు ప్రతీకగా నిలిచిన బక్రీద్ పండుగను ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఈద్గాల వద్దకు ముస్లీం సోదరులు ఉదయం నుంచి వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్ధనా స్థలాల వద్ద మత పెద్దలు మహమ్మద్ ప్రవక్త బోధించిన బోధనలు వినిపించారు. నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నకిరేకల్, చండూరు, నాగార్జున సాగర్‌తో పాటు పలు మండలాల్లో జరిగిన బక్రీద్ పండుగ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ముస్లీం సోదరులతో అలాయ్ బలాయ్ తీసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డులో గల ఈద్గా వద్ద జరిగిన బక్రీద్ వేడుకల్లో రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని ముస్లీం సోద



రులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి చందనా దీప్తి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్‌డిఓ రవి, డిఎస్‌పి శివరాంరెడ్డి ,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, స్థానిక కౌన్సిలర్లు తదితరులున్నారు.



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** మండల కేంద్రంలో సోమవారం ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బగ్రీద్ పండుగను జరుపుకుంటూమన్నారు. త్యాగానికి బక్రీద్ పండుగ నిదర్శనమన్నారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్‌లు ఈద్గావద్దకు వచ్చి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఉస్మాన్, మైనార్టీ నాయకులు అన్వర్, మజీద్, ఎస్‌కె లాలు, ఎండి జాని, మీరాసాబ్, అల్లి సాబ్, బాబా ఫాజులోద్దీన్, రఫీక్, జాని, ఇమాం, నియామతుల్లా తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూర్:** మోటకొండూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిద గ్రామాలలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ వేడుకలు ఈద్గాలలో ప్రత్యేక నమాజులు చేసి ఒకరికోకరు ఆలింగనం చేసుకోని శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మహమ్మద్ శానూర్ బాబా, ముజాపర్, లతీప్, ఖలీల్, అజీమోద్దీన్, బురాన్, అంకుశ్ మంజూర్, మహమూద్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** అల్లాహ్ పరమ భక్తుడైన ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా ముస్లింలు జరుపుకునే అత్యంత పరమ పవిత్రమైన బక్రీద్ పండుగను భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం ఆయా గ్రామాలలోని మసీదులలో నమాజులు చేసి అల్లాహ్‌ను ప్రార్ధించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అనంతరం దానధర్మాధి కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా పట్టణ కేంద్రంలోని ప్రధాన మసీదులో ముస్లిం మత పెద్దలు అందరూ చేరి పరమ భక్తీతో నమాజ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబెర్స్ సయ్యద్ అజ్జు, నుస్రత్ అలీ షరీఫ్, సయ్యద్ ఎజాస్, పాషా, జహింగిర్, సయ్యద్ అలీ మియ, సిద్ధిక్ సోహైల్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ వేడుకలను సోమవారం భువనగిరిలో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఇదగాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, సంఘాల నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండల కేంద్రంలోని మజీద్ మునీర్ మసీదులో ముస్లింలు ఘనంగా బక్రీద్ పండుగను నిర్వహించుకున్నారు. సందర్భంగా బక్రీద్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదులో మత గురువులు ఇశ్రాయేల్, సాకీబ్, త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండగే బక్రీద్ అని, దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ సదర్ మొహమ్మద్ బురాన్,యూసఫ్, జహంగీర్,మాజీ కోఆప్షన్ యాకూబ్, ముస్తఫా,సలీం,అఫ్జల్,మస్తాన్,షరీఫ్, నజీర్,రియాజ్,మహమూద్ ముఫీద్, బబ్బు,రబ్బు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంతోపాటు పరిసర గ్రామాల్లో సోమవారం బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలను ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద, ధనిక తారతమ్యం లేకుండా మసీదులకు వెళ్లి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధన చేశారు. పెద్దలు బక్రీద్ పండుగ విశిష్టతను తెలివపారు. బంధుమిత్రులతో, స్నేహితులతో ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ బక్రీద్ పండుగ విశిష్టతలో భాగమైన ఖుర్బానిని బందువులకు, స్నేహితులకు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఈద్గా ఛైర్మన్ వాహిద్, బషీర్, మజీద్, మన్సూర్‌అలీ, ఎండి.అక్రమ్, జమీరొద్దిన్, షఫిబేగ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడః** త్యాగానికి ప్రతీక బ్రకీద్ పర్వదినమని పెద్ద మసీద్ ఇమామ్ మౌలానా అబ్దుల్‌ఖాదర్ రాషాదీ అన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినం సందర్భంగా పట్టణ పరిధిలోని సాలార్జంగ్‌పేట ఈద్గా మైదనంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో ఆయన పాల్గొని ఆధ్యాత్మిక భావాలను ప్రబోధించారు.మతగ్రంథం ఖురాన్‌ను అనుసరించి స్థోమత ఉన్న ప్రతి ముస్లిం తన సంపదలో కొంత భాగాన్ని త్యాగం చేయాలన్నారు. ఇస్లాం సిద్దాంతం ప్రకారం సమైక్యతను సహోదర భావాన్ని అందరూ అనుసరించాలన్నారు. మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ప్రార్ధనల్లో కౌన్సిలర్ షేక్ మదర్‌సాహెబ్, మత పెద్దలు మౌలానా మహమ్మద్ అహ్మద్ నద్వి, ముస్లిం మైనార్టీ నాయకులు భాజాన్, ఖాజా, మైనుద్దీన్,బాగ్దాద్,బాబా, అలీభాయ్,ముస్తఫా,మజహార్,సయ్యద్‌బాబా, గ్రంథాలయ చైర్మన్ రహీం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** త్యాగానికి ప్రతిక బక్రీద్ పండుగ అని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాషానాయక్ తండా సమీపంలోని ఈద్గాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డితో కలిసి ముస్లిం సోదరులకు



బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సోదరభావం, ఐక్యతతో ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు. దైవప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగ జరుపుకోవడం అనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద అత్తర్ మౌలానా, ఈద్గ కమిటీ అధ్యక్షులు కరీం, కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండపల్లి దిలీప్ రెడ్డి, రాపర్తి శ్రీనివాస్, చింతమళ్ళ రమేష్, కక్కిరేణి శ్రీనివాస్, గండూరి రమేష్, చెంచల శ్రీనివాస్, నరేందర్ నాయుడు, సాయి నేత, నాగు నాయక్, ఆలేటి మాణిక్యం తదితరులు ఉన్నారు.



**ప్రజాపక్షం/ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట, ఆలేరు పట్టణంలోని ఈద్గా వద్ద బక్రీద్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులను కలసి ఆలయ్ బలయ్ తీసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ బక్రీద్ పండుగలో ఆనందం, శాంతి, శ్రేయస్సును ఉండాలని కోరుకున్నారు. ప్రజల జీవితంలో ఎదురవుతున్న సమస్యలను తొలిగిపోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు ఎజాస్, ఎండి.బాబా, ముస్లిం నాయకుడు ప్రజలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మల్లన్నకు సన్మానం



**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఇటీవల ఎంఎల్‌సిగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను మున్నూరు కాపు సంఘం నల్లగొండ జిల్లా, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి పంజాల శివశంకర్ లాంటి ఎంతోమంది మున్నూరు కాపులు ఎన్నో రకాల సేవలు అందించారని, శివశంకర్ లాంటి వ్యక్తికి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవి వచ్చినట్లే వచ్చి చేజారిందని, కొందరు కట్టప్ప పాత్రను పోషించడం వల్లే అలా జరిగిందని అన్నారు. బిసి నాయకత్వాలను నయానో భయానో లొంగదీసుకునే పెద్ద నాయకత్వాలు ఉన్నాయని, అలాంటివారిని లొంగదీసుకునే వ్యక్తిని తప్ప తాను లొంగిపోయే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వాసుదేవుల వెంకట నరసయ్య, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు జవ్వాజి ఇంద్రయ్య, శ్యామల కేశవులు, రాష్ట్ర కార్యదర్శి కుంభం నరసింహా, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు అనిల్ కుమార్, వైద్యుల సత్యనారాయణ,ఓలీ సమీర్ కుమార్, బోయిన చంద్రయ్య, శ్యాంసుందర్, చింతల చంద్రశేఖర్ ,భాస్కర్, వైద్యం రాము, జగదీష్, వెంకటేశ్వర్లు, కోట్ల రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

# మానవ ప్రయత్నం విఫలమైనప్పుడు దైవమే దిక్కు

### నేటి నుండి స్వర్ణగిరి దేవాలయంలో ఆన్లైన్లో ఆర్జిత సేవలు
### ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు



**ప్రజాపక్షం/భువనగిరి :** మానవ ప్రయత్నాలు విఫలమైనప్పుడు ప్రతి మానవుడు దేవుడిని ఆశ్రయించక తప్పదని దేవుడు తప్పక కరుణిస్తాడని యాదాద్రి భువనగిరి కేంద్రంలోని స్వర్ణగిరి దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త అన్నారు. సోమవారం స్వర్ణగిరి దేవాలయం కళ్యాణ మండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం సంకల్పం మాది అయిన దైవ కృప తోటే పూర్తి చేయగలిగామని అందుకు భక్తుల నుంచి వస్తున్న స్పందన మమ్మల్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుందని తెలిపారు. రోజు రోజుకు భక్తుల సంఖ్య రెట్టింపు అవుతుందని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేసేందుకు తాము పూర్తిగా ప్రయత్నిస్తున్నామని అయినా భక్తుల అవేగానికి ఆ నిర్మాణ వేగం సరిపోవట్లేదని తెలిపారు. దేవాలయానికి వస్తున్న ఆదాయంలో ప్రతి పైసా దేవాలయ అభివృద్ధికి అదే సమయంలో భక్తులకు వసతులు కల్పించడానికి మాత్రమే ఉపయోగించబడతాయని ఆయన తెలిపారు. భక్తుల కోరిక మేరకు దేవాలయం ఏర్పాటు చేసిన శ్రీవారి విద్య, ఆరోగ్యం, అన్నపూర్ణ మూడు ట్రస్ట్‌ల ద్వారా భక్తులు సమర్పించిన విరాళాలు 12 కోట్ల 49 లక్షలకు చేరుకున్నాయని వాటిని దేవాలయ అభివృద్ధికి మాత్రమే ఉపయోగిస్తామని ఆయన స్పష్టం చేశారు. దేవాలయానికి భక్తులు నేరుగా సమర్పించిన విరాళాలు పరకామణిలో జమ చేస్తున్నామని అవి లెక్కించి దేవాలయ కోశానికి జమ చేయడం జరుగుతుందన్నారు. భక్తులు సౌకర్యార్థం కాటేజెస్ అదేవిధంగా డార్మెటరీ హాల్ నిర్మిస్తున్నామని ఇప్పటికే 80 పడకలు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. దేవాలయం విరాళాలు ఇచ్చే భక్తులకు ఆదాయం పన్ను మినహాయింపు ఉందని ఆలయ ధర్మకర్తలు మారేపల్లి మురళీకృష్ణ, గోపికృష్ణలు తెలియజేశారు. ప్రభుత్వ అధికారుల సూచనల మేరకు దేవాలయంలో భద్రత ఏర్పాట్లు చేపట్టామని అదేవిధంగా భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భక్తులు క్యూ లైన్‌లో నిలిచి వేచి ఉండే అవసరం లేకుండా ఆలయ వెబ్సైట్ ద్వారా దర్శనాలు, ఆర్జిత సేవలు బుక్ చేసుకోవచ్చని పూర్తి వివరాల కోసం www.ytdtemple.com వెబ్సైట్లో చూడవచ్చని వారన్నారు. ఈ మీడియా సమావేశంలో దేవాలయ స్థపతి, ఆలయ ప్రధాన పూజారి, ఆలయ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు తీగలు దొంగతనం



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** మండలం పరిధిలోని మాండ్ర గ్రామంలో రాత్రి పూట కరెంటు తీగను దొంగలించిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మాండ్రా గ్రామం నుండి చిట్యాలకు వెళ్లే రోడ్డులో ఉన్న కొండ్రెడ్డి శ్రీనివాసరెడ్డి, యాళ్ల రఘుపతి రెడ్డి, కుమ్మరి కుంట్ల రమేష్ వడ్డేపల్లి లింగయ్య వ్యవసాయ బావుల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ల కరెంటు వైరును దొంగలించారు. దొంగలించబడిన తీగ విలువ రూ. 30 వేలు ఉంటుందని యజమానులు తెలిపారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పిన హామీలను అమలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం చెందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆశ కార్యకర్తలు, అంగన్ వాడీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగులు గత ఆరు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రైతులకు ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేసి రైతుబంధును వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, గోపగాని శ్రీనివాస్, తడకమళ్ళ రవి కుమార్, తునికి సాయి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి ఆహ్వాన పత్రిక అందజేత



**ప్రజాపక్షం/ఆలేరు :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ప్రమాణ స్వీకారం ఆహ్వాన పత్రికను సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కమిటీ ప్రమాన స్వీకార కార్యక్రమానికి రావాల్సిందిగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని, అలాగే సీనియర్ నాయకులు నంగునూరి సత్యనారాయణ, సిద్ధి బిక్షపతి, తోట బిక్షపతి, గోలి సంతోష్, సిద్దిపేట జిల్లా ఐవిఎఫ్ అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు ఎన్‌సీ సంతోష్, ఐవిఎఫ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్, యువజన అధ్యక్షుడు కొమరవెల్లి శ్రవణ్, ఆర్య వైశ్య నాయకులకు ప్రమాణ స్వీకారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆర్యవైశ్యులకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అండగా ఉంటుందని అన్నారు.

## అడక్వాసితో పాటు సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో అడక్వాసి ప్రకారం పదోన్నతులు కల్పించడంతోపాటు సీనియారిటీని పరిగణలోకి తీసుకోని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరద్‌నాయక్ కోరారు. సోమవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మల్టీజోన్ 1, 2లలో ఇప్పటికే గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులకు పదోన్నతులు పూర్తయ్యాయని, ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతుల జాబితా సిద్ధం చేస్తున్నారని, అందులో ఎస్సీ, ఎస్టీలకు నష్టం వాటిల్లకుండా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అడక్వాసి, సీనియారిటీ కమ్ రోస్టర్ పాటించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని లేదని అన్నారు. జాబితాలో తప్పులు దొర్లితే విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, పరిష్కరించకపోతే బంజారా సంఘం దృష్టికి తీసుకురావాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు సైదా, మక్ల, గోపి, శ్రీను, జామ్లు, హరి, కోట్యానాయక్, మోతిలాల్ పాల్గొన్నారు.

## పోలీస్టేషన్ ముందు కుటుంబ సభ్యుల ధర్నా



**ప్రజాపక్షం/మోతెః** ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొని మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి తుమ్మలపల్లి గ్రామం సమీపంలో జరిగిన సంఘటన గురించి బాధితుడైన మంద ఉపేందర్ కుటుంబ సభ్యులు పోలీస్టేషన్ ముందు రాస్తారోకో నిర్వహించారు. దీంతో సుమారు 2 కిలోమీటర్ల మేర భారీగా వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ధర్నాకు దిగడానికి గల కారణం పోలీసులు మనిషి విలువ రూ.15వేల రూపాయలకు పోల్చడంతో ధర్నాకు దిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, 4 ఏళ్ల వయస్సు ఉన్న ఆడపిల్లలకు పోలీసులు న్యాయం చేయకుంటే ట్రాక్టర్ యజమాని ముందు బొంద పెడతామని కుటుంబ సభ్యులు తెలియజేశారు.ఈ సంఘటనలో రాజకీయంగా దళితుడుని చూడకుండా పైరవీలు చేసుకుని కుటుంబాన్ని ఇబ్బంది పెడు తున్నారని వేడుకుంటున్నారు.మృతుని కుటుంబానికి సూర్యాపేట జిల్లా డియస్పీ రవి స్పష్టమైన హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.ధర్నాలో సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, పోలీసులు ఉన్నారు.

## ప్రశాంతంగా దుర్గమ్మ బొడ్రాయి పండుగ

**ప్రజాపక్షం/మోటకొండూర్:** మోటకొండూరు మండల కేంద్రంలో శనివారం ఆదివారం జరిగిన దుర్గమ్మ బొడ్రాయి పండుగలు ప్రశాంతంగా జరిగినట్లు దుర్గమ్మ బొడ్రాయి పండుగ ఆహ్వాన కమిటీ సభ్యులు బోలగాని సత్యనారాయణ, భాస్కరుని రఘునాథరాజు, సిరబోయిన మల్లేష్ యాదవ్, మర్మాముల సదాశివుడులు తెలిపారు. బొడ్రాయి దుర్గమ్మ పండుగలకు విచ్చేసిన ప్రజలకు ప్రముఖులకు ఆహ్వాన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీసాయి సత్య వ్రతాలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని రైల్వేకాలనీ శ్రీసాయి దత్త ఆశ్రమంలో సోమవారం శ్రీసాయి సత్య వ్రతాలు సామూహికంగా నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాల మహిళలు వ్రతాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, మట్టయ్య, సోమన్న, జానకిరాముడు, శ్రీనివాస్, జంగారావు తదితరులు పాల్గొన్నారు.

## తాజ్పూర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ తన సొంత నిధులు రూ.32,000లతో గ్రామంలోని మసీద్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ముస్లీం సోదర, సోమరీ మణలందరూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మసీదు ప్రాంతం ప్రశాంతంగా ఉండేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. అలాగే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినందుకు ర్యాకల శ్రీనివాస్‌కి ముస్లీం సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు బిఆర్ఎస్ అండ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పార్టీ కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. అడవిదేవులపల్లి మండలం జీలకరకుంటతండాకు చెందిన రమావత్ రూప్లా గత సంవత్సరం అక్టోబర్‌లో ప్రమాదవశాత్తు మృతిచెందగా అతనికి పార్టీ సభ్యత్వం ఉండడంతో పార్టీ నుంచి మంజూరైన బీమా చెక్కును సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలిసి కుటుంబసభ్యులకు అందచేసి మాట్లాడారు. కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతిచెందినట్లయితే నామినికి రూ.2 లక్షల బీమా చెక్కు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, ఫకీరానాయక్, ఆంగోతు లలితహాతీరాంనాయక్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కోదాడః** కాంగ్రెస్ పార్టీ పట్టణఅధ్యక్షులు వంగవీటి రామారావు ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, పిసిసి సభ్యులు చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డిలు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షుడు పార సీతయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల,వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అనంతగిరిః** మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ప్రజా నాయకురాలు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండే మహోన్నతమైన నాయకురాలు, అభివృద్ధే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే అభివృద్ధి అని నమ్మే గొప్ప నాయకురాలు ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో కొండపల్లి వాసు,ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు,గుర్రం వెంకటరెడ్డి,వేనేపల్లి వెంకటేశ్వర్లు,ఈదుల కృష్ణయ్య, జొన్నల గడ్డ కోటేశ్వరరావు,ముత్తినేని కోటేశ్వరరావు,కిరణ్‌రెడ్డి, వీరబాబు, గాదె వెంకన్న,కంటు వేణు పాల్గొన్నారు.

